www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం 14, జూన్ 2024 పేజీలు : 4



2లో

## ధరణిలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



# సీతారామ ప్రాజెక్టు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి ముల్లు విక్రమార్క**

2లో.

సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ఏన్కూరు లింక్ కెనాల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి లింక్ కెనాల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కెనాల్ వెంబడి వెళ్లి, పనుల పురోగతిని చూసి, ఎంత మేర పనులు పూర్తయింది అడిగి తెలుసుకున్నారు. అగ్రిమెంట్ లోగా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఆయకట్టు స్థిరీకరణ, కొత్త ఆయకట్టు కు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏన్కూరు లింక్ కెనాల్ ను రూ. 77.05 కోట్ల అంచనాలతో చేపట్టామన్నారు. కెనాల్ పొడవు 8.69 కి.మీ. ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి 1.8 కి.మీ., ఖమ్మం జిల్లాకు సంబంధించి 6.89 కి.మీ. మేర ఉన్నట్లు వారు అన్నారు. లింక్ కెనాల్ పనుల పూర్తితో 118933 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ తో పాటు, 7115 ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. లేబర్, మెషీనరీని పెంచి పనుల్లో వేగం పెంచాలని వారు తెలిపారు.

• ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్)

# కబ్జా స్థలాలన్నీ పేదలకు పంచుతాం..

- అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇళ్లు మంజూరు చేస్తాం
- ప్రజల చెంతకే మీ శీనన్న కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

2లో.



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** ఖమ్మం రూరల్: కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి.. వాటిని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని గురువారం పెద్దతండా, చిన్నతండా, వరంగల్ క్రాస్ రోడ్, జలగం నగర్ లలో నిర్వహించిన ప్రజల చెంతకే మీ శీనన్న కార్యక్రమాలకు హాజరయ్యారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

# యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, (అక్షరం న్యూస్):** యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని కల్యాణి లక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు..జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి,

మిగతా2 లో..



# సీతారామ ప్రాజెక్టు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి





(మొదటి పేజీ తరువాయి)

సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ఏన్కూరు లింక్ కెనాల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి లింక్ కెనాల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కెనాల్ వెంబడి వెళ్లి, పనుల పురోగతిని చూసి, ఎంత మేర పనులు పూర్తయింది అడిగి తెలుసుకున్నారు. అగ్రిమెంట్ లోగా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఆయకట్టు స్థిరీకరణ, కొత్త ఆయకట్టు కు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏన్కూరు లింక్ కెనాల్ ను రూ. 77.05 కోట్ల అంచనాలతో చేపట్టామన్నారు. కెనాల్ పొడవు 8.69 కి.మీ. ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి 1.8 కి.మీ., ఖమ్మం జిల్లాకు సంబంధించి 6.89 కి.మీ. మేర ఉన్నట్లు వారు అన్నారు. లింక్ కెనాల్ పనుల పూర్తితో 118933 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ తో పాటు, 7115 ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. లేబర్, మెషీనరీని పెంచి పనుల్లో వేగం పెంచాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన రైతులతో, లింక్ కెనాల్ లో భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు చేపడతామన్నారు. ఇర్రిగేషన్ సిఇ లు విద్యాసాగర్, ఏ. శ్రీనివాస రెడ్డి, ఎస్డీసి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎస్. శ్రీనివాస రెడ్డి, ఇఇ అర్జున్, అధికారులు పాల్గొన్నారు.

# కబ్జా స్థలాలన్నీ పేదలకు పంచుతాం..

(మొదటి పేజీ తరువాయి)

వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఇంటి స్థలం సమస్య ఎవరికీ రానీయకుండా చూస్తామని అన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి తానే కాబట్టి కొద్ది రోజుల్లోనే పాలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా రాబోయే మూడేళ్లలో అర్హులందరికీ మంజూరు చేస్తామని అభయమిచ్చారు.

**మీ ఇంటి పెద్ద కొడుకుగా సమస్యలు తీరుస్తా..**

గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పేదోడి కష్టం తీర్చే ప్రభుత్వం రావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని.. ప్రజల ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కాంగ్రెస్ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జనం గోడు విన్నానని, ఆ సమస్యలకు నేరుగా పరిష్కారం చూపాలనే ప్రజల చెంతకు వెళుతున్నానని అన్నారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా ప్రభుత్వ ఫలాలు అందించే బాధ్యత చూస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలందరికీ లబ్ధి కలిగేలా పాలన సాగుతోందని అన్నారు.

# పోలీసుల తనిఖీలో భారీగా పట్టుబడిన గంజాయి..

**- ఒడిషా రాష్ట్రం నుండి గుట్టుగా రవాణా...**
**- గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న అంతర్ రాష్ట్ర మహిళా అరెస్టు...**
**- 59 కేజీల ఎండు గంజాయి మరియు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు...**
**- యువతను మత్తులో ముంచుతు లక్షల్లో సొమ్ము చేసుకుంటున్న ముఠా..**
**- మాదక ద్రవ్యాలకు, యువత దూరంగా ఉండాలి...**
**- భూక్యా రవి కుమార్ గార్ల -బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్..**



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 13/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలంలో పోలీసుల తనిఖీలో భారీగా పట్టుబడిన గంజాయి, ఒడిషా రాష్ట్రం నుండి గుట్టుగా రవాణా చేస్తున్న మహిళను ది. 12-06-2024 నాడు సాయంత్రం నెహ్రూ విగ్రహ్ కూడలిలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు అనుమానితంగా కనపడిన మహిళను విచారించి, తన వద్ద ఉన్న మూడు బ్యాగులను తనిఖీ చేయగా 29 ప్యాకెట్ల గంజాయి దొరికిందని గార్ల -బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ భూక్యా రవి కుమార్ తెలిపారు.మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక రక్షక భట నీలయంలో ఎస్ ఐ జీనత్ కుమార్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ రవి కుమార్ మాట్లాడుతూ,గార్ల ఎస్ ఐ జీనత్ కుమార్ తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ నుండి బయలుదేరి గార్ల నెహ్రూ విగ్రహ్ కూడలి లో పెట్రోలింగ్ చేస్తుండగా ఒక మహిళా రైల్వే స్టేషన్ లోపలి నుండి మూడు ట్రాలీ బ్యాగులు, ఒక షోల్డర్ బ్యాగు తో బయటికి వచ్చి పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి మళ్ళీ తిరిగి రైల్వే స్టేషన్ లోపలికి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా ఆమెను చూసి పట్టుకొని ఆదినంలోకి తోసుకున్నామని, తన వద్ద ఉన్న మూడు ట్రాలీ బ్యాగులను తనిఖీ చేయగా గోధుమ రంగు ప్లాస్టిక్ టేపుతో చుట్టబడి 29 గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని, అవి సుమారు 59కెజిలు ఉన్నట్లు నిర్ధారించామని తెలిపారు. గంజాయి తో పట్టుబడిన మహిళను విచారించగ తన పేరు లిల్లీ మాలిక్ అని, తన తండ్రి పేరు గుర్జి మాలిక్ అని తన వయస్సు 27సంవత్సరాలు, తను ఆదివాసీ మహిళా అని తెలిపిందని, తెలిపారు. ఒడిషా రాష్ట్రం,రాకేష్ పంక గ్రామానికి చెందిన మహిళా లిల్లీ మాలిక్ ఒడిషా రాష్ట్రం నుండి ముంబాయి కి అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ, రైలులో ప్రయాణిస్తూ, రైలులో పోలీసుల తనిఖీ కి భయపడి గార్ల రైల్వే స్టేషన్ లో దిగి రైల్వే స్టేషన్ బయటకు రాగ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు పట్టుకొని ఆమెను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఆమె నుండి రెండు ఎరుపు రంగు ట్రాలీ బ్యాగులు,ఒకటి వైలెట్ రంగు ట్రాలీ బ్యాగు, ఒక సెల్ ఫోన్, షోల్డర్ బ్యాగులను స్వాదిన పరుచుకున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తెలిపారు. యువత మాదకద్రవ్యాలు, గంజాయి కి దూరంగా ఉండాలని తెలిపారు. నిందితురాలిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ఒడిషా రాష్ట్రానికి చెందిన మహిళా లిల్లీ మాలిక్ అనే నిందితురాలిని పట్టుకోవడంలో చురుకుగా పాల్గొన్న గార్ల ఎస్ ఐ జీనత్ కుమార్, పోలీసు సిబ్బంది ఎండీ శిరాజ్ పాషా, పుష్ప, మంగీలాల్, రవీందర్ లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్, అడిషనల్ ఎస్పీ జె. చెన్నయ్య, డిఎస్పి ఎన్. తిరుపతి రావు లు అభినందించారు.ఈ విలేకరుల సమావేశంలో గార్ల ఎస్ ఐ జీనత్ కుమార్, సిబ్బంది శ్రీను, మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.

## ధరణిలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 13/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, సంబంధిత మండల తహసీల్దార్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, భూ సమస్యలకై ధరణిలో వివిధ స్టేజీ లలో పెండింగ్ లో ఉన్న ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అన్నారు. వివిధ మాడ్యులల్లో ఉన్న పెండింగ్ రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలు అందజేయాలని, పరిష్కారానికి ఆస్కారం ఉన్న పెండింగ్ సమస్యలను త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా పరిష్కారం కాని వాటి నివేదికలను అందించాలన్నారు. అదే విధంగా తహశీల్దార్ కార్యాలయాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లను జాప్యం లేకుండా త్వరగా ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో తొర్రూరు ఆర్డీఓ నరసింహారావు, వివిధ మండలాల తహశీల్దార్ లు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)







అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 60కి పైగా కంపెనీలతో ఉద్యోగ అవకాశాల కల్పించడానికి మెగా జాబ్ మేళ నిర్వహణకు కృషి చేసిన జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాగాన్ని విప్ అభినందించారు. డ్రగ్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,యువత ఉద్యోగ అవకాశాలని అందిపుచుకోవాలని,కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని పేర్కొన్నారు. వారం రోజులపాటు పోలీస్ అధికారులు, సిబ్బంది నిరుద్యోగులకు అవగాహన సమావేశాలు నిర్వహించి, విజయవంతం చేశారని కొనియాడారు.శాంతి భద్రతలు కాకుండా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం పోలీస్ వారు చేయడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే 30 వేల నియామకాలు చేశామని వెల్లడించారు. ఇటీవల గ్రూప్ - 1 పరీక్ష నిర్వహించామని, త్వరలో మెగా డీ ఎస్ సి చేపట్టనున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా యువతకు వివిధ వృత్తుల్లో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్ అందించి స్థానికంగా, ఇతర దేశాల్లో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంతున్నామని పేర్కొన్నారు..దుబాయ్ ప్రతినిధులతో పిలిపించి, అక్కడ కంపెనిలకు ఉపయోగ పడేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని వివరించారు.

## ఎంపి కడియం కావ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 13:**

వరంగల్ ఎంపి కడియం కావ్యతో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని హన్మకొం డలోని వారి స్వగృహంలో మండల కాంగ్రెస్ నాయకులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండలంలో నెలకొన్న సమస్యలను ఎంపి, ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఇరువురు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిడిగొండ, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్లు గంగిడి నర్సింహా రెడ్డి, చీమలపాటి రవిందర్, మం డల కాంగ్రెస్ నాయకులు అయితా జయరాములు, రాపోలు రామ్మూర్తి, గాదె మహేందర్ రెడ్డి, నీలం యువరాజ్, బాలపూరి రాజేందర్, రాపోలు పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి 40వేలు అందజేత..

**- గుగులోతు నాగేశ్వరావును అభినందించిన గ్రామస్తులు..**



**ఖమ్మం/వైరా జూన్ 13( అక్షరంన్యూస్):**

కొనిజర్ల మండలంలోని ఉప్పల్ చెలక గ్రామంలో రామాలయ నిర్మాణానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు నాగేశ్వరరావు విరాళం అందించారు. గురువారం ఆలయ నిర్మాణానికి 40 వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దేవాలయం నిర్మాణానికి తనవంతుగా విరాళం అందించినట్లు తెలిపారు. విరాళం అందించిన నాగేశ్వరరావుని ఆలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను అభినందించిన టిఎన్‌జిఓ & డిఆర్‌డిఏ, సెర్ఫ్ - ఐకెపి ఉద్యోగ సంఘాల నాయకులు



**ఖమ్మం/తల్లాడ జూన్ 13 (అక్షరంన్యూస్):**

ఖమ్మం నగరం ఉప ముఖ్యమంత్రి ఫైనాన్స్ ఎనర్జీ %డ% ప్లానింగ్ శాఖా మాత్యులు బట్టి విక్రమార్క మల్లు కు ఖమ్మం క్యాంప్ ఆఫీసులో వారి పెయింటింగ్ ఫోటో మెమెంటో ను టి ఎన్ జి ఓ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు హెల్త్ సూపర్వైజర్ జమ్మి జైపాల్ , డిఆర్ డిఎ సేర్ఫ్ ఐకేపీ ఉద్యోగ సంగ జిల్లా అధ్యక్షులు %డ% పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు , ఖమ్మం అదనపు డిఆర్ డిఓ ,ఎండి నూరుద్ధిన్ , ఎస్టీఫ్ టీచర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు , టి ఎన్ జి ఓ జెడ్పీ ఉద్యోగ సంగ డి ఆర్ డి ఎ ఐడిఓసి అధ్యక్షులు ఏం రాజేష్ , రిషి గ్లోబల్ ఇనిస్టిట్యూట్ మేనేజర్ వరికుటి మోహన్ , సీనియర్ రిపోర్టర్ ఉళ్ళోజీ రమేష్ , వేంపల్లి విష్ణు , ఎస్ కె. నాగుల్ మీరా , నవీన్ , నాగార్జున తదితరులు మెమెంటోను బహుకరించారు.

# సౌత్ జోన్ ఖేలో ఇండియా ఉమెన్స్ వూషూ లీగ్ పోటీలలో రామగుండం వాసి





**జ్యోతి నగర్ జూన్ 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఈనెల 10వ వ తేదీన కర్ణాటక బాగల్ కోర్టులో జరిగినటువంటి సౌత్ జోన్ ఖేలో ఇండియా ఉమెన్స్ వూషూ లీగ్ పోటీలలో రామగుండం వాసి ఓడ్డేపల్లి నవీన(షైనీ ) ఉషూ మహిళ సీనియర్స్ పోటీలో తైజిజియన్ టౌలు విభాగంలో పాల్గొని బంగారు పతకం సాధించడం జరిగింది.ప్రతిష్టాత్మకమైన ఖేలో ఇండియా పోటీలో తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా తరపున మొదటిసారిగా మొదటి స్థానం (బంగారు పతకం) సాధించడం హర్షించదగ్గ విషయమని రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అభినందించారు. కోచ్ లు వేముల సతీష్, శివ మహేష్, వి ఎస్ కే ఏ ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఓడ్డేపల్లి సురేష్, సీనియర్ కరాటే మాస్టర్ తగరపు శంకర్, ముక్కెర చంద్రశేఖర్, బోయపోతూ రాము లు అభినందించారు .

# 96 క్వింటాల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్**

**సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జూన్ -13: అక్షరం న్యూస్:** జిల్లాలో గురువారం పౌర సరఫరాల శాఖ టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో 96 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం నిల్వలు పట్టుకోవడం జరిగిందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.

జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ సుల్తానాబాద్ మండలంలోని గట్టెపల్లి రేషన్ దుకాణాలను, లిఐతరాజుపల్లిలి ఓపెన్ ఎరియా నందు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,లి సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామంలోని రేషన్ షాపు తనిఖీచేసినప్పుడు 52.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఎక్కువగా రేషన్ షాప్ నిల్వలలో గుర్తించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా సుల్తానాబాద్ మండలం లిఐతారాజుపల్లిలి వద్ద ఓపెన్ ఏరియాలో 43.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించామని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందనీ, ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడ తాయని డిసిఎస్ఓ హెచ్చరించారు.



ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

# కేంద్ర మంత్రులకు బీజేపీ నేత శుభాకాంక్షలు





**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జూన్ - 13 (అక్షరం న్యూస్):** కేంద్ర మంత్రులుగా పదవి బాధ్యతలు చేపట్టిన సికింద్రాబాద్ ఎంపి కిషన్ రెడ్డి,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ లకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గురువారం డిల్లీ లోని కేంద్ర పార్లమెంట్ భవనంలో కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి,కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్చం అందజేశారు.అనంతరం వారిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ మాట్లాడుతూ.వారు మరింత ఉన్నతమైన పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి కోరుకున్నారు.గత 40 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ పార్టీకి వీరవిదేయుడిగా పేరుతెచ్చుకున్న బిజేపీ నేత కుమ్మరి శంకర్ ను కేంద్ర మంత్రులు ప్రత్యేకంగా అభినందించారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడు,కార్యకర్తలకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ఏకైక లక్ష్యమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి ముఖ్య నాయకులతో పాటుగా పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తవ్వకాలపై ఆధారాలతో గవర్నర్‌కి ఫిర్యాదు

**- మనేరు తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి**

**పెద్దపల్లి టౌన్ జూన్ 13 అక్షరం న్యూస్ :** హైదరాబాద్ రాజ్ భవన్లో తెలంగాణా గవర్నర్ సీ.పీ.రాధాకృష్ణన్ ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి కలిసి పెద్దపల్లి జిల్లాలో మానేరు నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక త్రవ్వకాలపై ఆధారాలతో సహా పిర్యాదు చేయడం జరిగింది మానేరు అక్రమ ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని కోరారు ఈసందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ మానేరు నదిలో గతంలో అడ్డగోలుగా త్రవ్వకాలు జరిపిన ఇసుక మాఫియాకి అధికారులు వంతపాడడం జరిగిందని సంబందిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం



జరిగిందని మానేరు త్రవ్వకాలపై కొన్నేళ్లుగా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటం చేయడం జరిగిందని చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ ని ఆశ్రయించడం జరిగింది తెలిపారు మా పిటిషన్ కి స్పందించిన చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ ఇటీవల తీర్పు ఇవ్వడం జరిగిందని మానేరులో ఇసుక త్రవ్వకాలు ముమ్మాటికీ తప్పేనని ఇరిగేషన్ మరియు మైనింగ్ శాఖలకు 50కోట్ల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు మానేరులో ఇసుక త్రవ్వకాల వల్ల నది పరివాహక ప్రాంత ప్రజలకు తీరని నష్టం చేకూరుతుందని దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సురేష్ రెడ్డి గవర్నర్ వినతి పత్రంలో కోరడం జరిగింది సురేష్ రెడ్డి ఫిర్యాదును పరిశీలించిన గవర్నర్ దీనిపై సమగ్ర విచారణ జరిపి భాద్యులపై చర్య తీస్కుంటామని హామీ ఇచ్చినట్లు సురేష్ రెడ్డి తెలిపారు.

# గాలివానా భీభత్సం..



**- లింగోజీగూడలో పూర్తిగా నేలమట్టమైన రెండు కోళ్లపారాలు**
**- 30 లక్షల వరకు ఆస్తినష్టం**
**- లబోదిబోమంటున్న బాధిత కుటుంబాలు...**
**- పోతిరెడ్డిపల్లి తండాలో గాలివానా దాటికి కూలిన బానవత్ లక్ష్మీ ఇల్లు...**
**- ప్రభుత్వం ఆదుకోవాలని ఎదిరిచూస్తున్న బాధితులు....**

**మెదక్ బ్యూరో శివ్వంపేట, జూన్ 13 ( అక్షరం న్యూస్ ):** గురువారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులు, గాలివానా పూర్తి భీభత్సాన్ని సృష్టించాయి. బలమైన ఈదురు గాలులకు మండల పరిధిలోని లింగోజీగూడ గ్రామ శివారులోని కోనమక్తలో గల రెండు కోళ్లపారాలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. గాలివానా భీభత్సానికి లింగోజీగూడ గ్రామానికి చెందిన దొంతి మల్లేష్, నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లి వంజరి శ్రీనివాస్ కోళ్లపారాలు కూలిపోయి అందులో ఉన్న కోడి పిల్లలు చనిపోయాయి. బలమైన ఈదురు గాలుల వీచడం వల్ల రెండు కోళ్లపారాలు పూర్తిగా కూలీపోయి సుమారు 30 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు రోదిస్తూ తెలిపారు. సర్వం కోల్పోయిన తమను ప్రభుత్వమే అన్నివిధాలా ఆదుకోవాలని బాధిత కుటుంబాలు వేడుకుంటున్నాయి. ఇదిలా ఉండగా బలమైన ఈదురు గాలులకు రూప్లతండా గ్రామపంచాయతీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి తాండకు చెందిన బానవత్ లక్ష్మీ నివాసముండే ఇల్లు పూర్తిగా కూలిపోయి బాధిత కుటుంబం రోడ్డున పడింది. నిరుపేద కుటుంబానికి చెందిన బానవత్ లక్ష్మీ కుటుంబానికి ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గాలివానా దాటికి కొత్తపేట చౌరస్తా నుండి పిల్లుట్ల చౌరస్తా మీదుగా ఉన్న చెట్లన్ని కూలిపోయాయి. ఈదురు గాలులు సృష్టించిన భీకర వాతావరణానికి ప్రజలు భయంతో వణుకుతూ ఇండ్లలోనే ఉండిపోయారు. ఏది ఏమైనా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు.

# నీట్ ర్యాంకర్ భగత్‌ను అభినందించిన నున్నా



**- ప్రజా వైద్యునిగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలి ...**
**- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం /వైరా జూన్ 13 (అక్షరంన్యూస్):** జాతీయ మెడికల్ ప్రవేశ పరీక్ష (నీట్)లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 720 మార్కులకు 595 మార్కులు సాధించి వైద్య విద్యను అభ్యసించబోతున్న జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాజీ ఎంపీపీ బొంతు సమతల తనయుడు బొంతు భగత్ ను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శాలువా కప్పి, పూల బోకే ఇచ్చి ఘనంగా అభినందించారు. గురువారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నీట్ ర్యాంకర్ బొంతు భగత్ కు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరీలో బొంతు భగత్ ఎంబిబిఎస్ సీటు సాధించడం అభినందనీయం అన్నారు. తల్లిదండ్రుల స్ఫూర్తితో వైద్య విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఆశయాల సాధనకు ఘప్రజా వైద్యునిగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాల్లపల్లి కృష్ణ, వైరా పట్టణం, రూరల్, కొణిజర్ల మండలాల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, పట్టణ నాయకులు చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీందర్, మల్లెంపాటి రామారావు, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల రజిత, అనుమోలు రామారావు, రాచబంటి బత్తీరన్న, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నర్సింహారావు, సంక్రాంతి నరసయ్య, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, షేక్ జమాల్ సాహెబ్, తోట కృష్ణవేణి, మాడపాటి రామారావు, షేక్ నాగుల్ పాషా, చిత్తారు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## భూమి రిజిస్ట్రేషన్‌లో మోసాలకు పాల్పడ్డ వ్యక్తిని 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్‌కి తరలింపు

**- వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 13 (అక్షరం న్యూస్):** ఒకే భూమిని ఇద్దరు వ్యక్తులకు అమ్మి సరిహద్దులు చూపెట్టకుండా మోసాలకు పాల్పడుతున్న సిరిగిరి రమేష్ పై కేసు నమోదు 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ కి తరలింపు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. సిరిసిల్ల అంబేద్కర్ నగర్ కు చెందిన సిరిగిరి రమేష్ అనే వ్యక్తి గత 20 సంవత్సరాల క్రితం వేములవాడ తిప్పాపూర్ శివారులోని సర్వే నంబర్ 138,139,141,142 లో గల 200 గజాల భూమిని లెంకల రాజు తండ్రి పేరు. ఎల్లయ్య, గ్రామము. శభాష్ పల్లి అనే వ్యక్తికి అమ్మి నాలుగు లక్షల రూపాయలు తీసుకుని , లెంకల రాజు కి భూమిని రిజిస్ట్రేషన్ చేసి సరిహద్దులు సరిగా చూపెట్టకుండా ఇబ్బందులకు గురిచేసి , మరల అదే భూమిని లెంకల రాజు వద్ద నుండి సంద వేణి ఎల్లవ్వకు 2021 సంవత్సరం నవంబర్ నెలలో మళ్లీ గిఫ్ట్ డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేయించి మళ్లీ ఆమెను బెదిరించి పై భూమిని తక్కువకు అమ్మినాను అని చెప్పి రమేష్ ఎల్లవ్వ వద్ద నుండి మళ్లీ లక్ష రూపాయలు తీసుకున్నాడు.సరైన హద్దులు చూపించకుండా మోసం చేయగా సందవేణి ఎల్లవ్వ పిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి సిరిగిరి రమేష్ ను గురువారం రోజున అరెస్టు చేసి 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది.

## మిషన్ భగీరథ సర్వేను గడువులోపు పూర్తి చేయాలి జడ్పీ సీఈవో విద్యులత



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 13 (అక్షరం న్యూస్):**మిషన్ భగీరథ సర్వేను వారం రోజుల్లో పూర్తిచేయాలని జడ్పీ సీఈవో విద్యులత అధికారులను ఆదేశించారు. మండలంలోని ముల్కనూర్, కొత్తపల్లి గ్రామాల్లో చేపట్టిన మిషన్ భగీరథ సర్వేను శుక్రవారం పరిశీలించారు. మండలంలో గత మూడు రోజుల నుండి చేపడుతున్న మిషన్ భగీరథ సర్వే బొల్లోనిపల్లి, విశ్వనాథ కాలనీ గ్రామాల్లో పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లో త్వరితగతిన సర్వేను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా జరుగుతుందా..లేదా, ఎన్ని రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుంది, ప్రతి ఇంటికి కుళాయిలను ఏర్పాటు చేశారా, ఆ నీటిని వాడుతున్నారా..? అనే వివరాలు నమోదు చేసుకొని మిషన్ భగీరథ ట్యాప్ కనెక్షన్ యాప్ లో ఎంటర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, పంచాయతీ కార్యదర్శులు పూర్ణచందర్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులోని నిందుతుడికి 20 సం..రాలు జైలు శిక్ష, 55 వేలు జరిమానా...

**ఖమ్మం/తల్లాడ జూన్ 13 (అక్షరంన్యూస్):** చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన నిందుతుడికి 20ఏళ్ల కఠిన కారాగార శిక్ష, 55 వేల రూపాయల జరిమానా విధిస్తూ ..1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి గౌరవ శ్రీమతి కె. ఉమదేవి గురువారం తీర్పు వెలువరించారు.ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం, చిమ్మపూడి గ్రామం, ఎస్సీ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ కంపాటి కార్తీక్ (20 సం,,) అదే గ్రామంలో ఉంటున్న 6 ఏళ్ల చిన్నారిపై కన్నేశాడు. 2023 మార్చి 5 న సాయంత్రం ఆటోలో ఇంటి నుండి ఎత్తుకెళ్లి ఆభంశుభం తెలియని బాలికపై అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో 2023 మార్చి 6 బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో క్రైమ్ నెంబర్ 54/2023. %ఖ/రా:366ూ,376 ళూజ% సెక్షన్ 5 %తీ/ష% 6 పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన రఘునాథపాలెం పోలీసులు విచారణ చేపట్టారు. దర్యాప్తులో నిందుతుడి పాత్ర వుండటంతో పకడ్బందిగా సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు రుజువు కావడంతో 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి గారు దోషి గా నిర్ధారించి 20 ఏళ్లు జైలు శిక్ష, 55 వేల రూపాయలు జరిమానా విధించారు.నిందుతులకు శిక్ష పడటంలో కీలకపాత్ర పోషించిన దర్యాప్తు అధికారి ఏసీపీ భస్వారెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.శంకర్, భరోసా లిగల్ అధికారి యం. ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ జి.రవి కిషోర్ ,కోర్ట్ లైజనింగ్ అధికారులు హెడ్ కానిస్టేబుళ్లు కె.శ్రీనివాసరావు, మోహన్ రావు,హోంగార్డు అయూబ్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.